నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
27 నవంబర్ 2024
పేజీలు 8

**2వ ఇండియా-జపాన్**

హెడ్ క్వార్టర్స్, ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ (HQ IDS), జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (JSDF) జాయింట్ స్టాఫ్ మధ్య 2వ ఇండియా-జపాన్ జాయింట్ సర్వీస్ స్టాఫ్ చర్చలు (JSST) నవంబర్ 20న న్యూఢిల్లీలో ముగిశాయి. రక్షణ రంగంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించుకునేందుకు సహకరించుకోవడానికి, అంతరిక్షం, సైబర్ టెక్నాలజీల్లో సహకారాన్ని పెంపొందించుకోవడానికి చర్చించుకునేందుకు JSST వేదికగా పని చేస్తుంది.

# విద్యుత్ సామర్థ్యం పరంగా తెలంగాణ ర్యాంకు ఎంత?

గ్రూప్స్ ప్రత్యేకం

ఎకానమీ



**1. భారత ప్రభుత్వం ప్రారంభించిన శ్రేష్ఠ పథకానికి సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. ఇది లక్ష్య ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్య కోసం ఏర్పరచిన ఒక పథకం
బి. ఈ పథకాన్ని 2022, జూన్‌లో కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది
సి. షెడ్యూల్డ్ కులాల సంఘంలోని అట్టడుగు ఆదాయ వర్గానికి చెందిన విద్యార్థులు, శ్రేష్ఠ జాతీయ ప్రవేశ పరీక్ష (NETS) ద్వారా ఈ పథక ప్రయోజనాలను పొందవచ్చు
1) ఎ, సి 2) బి, సి
3) సి 4) ఎ, బి, సి

**2. భారత ప్రభుత్వం ప్రారంభించిన 'ఒకే దేశం, ఒకే ఎరువు' పథకానికి సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. ఈ పథకాన్ని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అమలు చేస్తుంది
బి. ఈ పథకం ఎరువుల రాయితీ పథకం కింద ఎరువుల కోసం ఒకే బ్రాండ్, లోగోను అందిస్తుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**3. తెలంగాణ గణాంక సారాంశం 2021 ప్రకారం 2019-20లో తెలంగాణ భూ వినియోగ నమూనాను (అత్యధిక నుంచి అత్యల్ప క్రమంలో) అమర్చండి?**
ఎ. అడవులు
బి. బంజరు, సాగుకు పనికిరాని భూమి
సి. వ్యవసాయేతర ఉపయోగాల కోసం ఉపయోగించే భూమి
డి. ప్రస్తుత బీడు భూమి
1) బి, సి, ఎ, డి 2) డి, ఎ, సి, బి
3) ఎ, సి, బి, డి 4) సి, బి, డి, ఎ

**4. తెలంగాణ ప్రభుత్వం ఏ సంవత్సరంలో మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ సొసైటీ (TMREIS)ని స్థాపించింది?**
1) 2014 2) 2015
3) 2017 4) 2018

**5. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన టాస్క్ స్కీమ్స్‌కు సంబంధించి సరైనది?**
ఎ. పరిశ్రమ-స్థాయి నైపుణ్యాలను అందించడం ద్వారా కాలేజీ నుంచి బయటకు వచ్చే పట్టభద్రుల నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో IT, E&C విభాగం ఏర్పరిచిన ప్రత్యేక నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమమే TASK
బి. TASKను 2018లో ప్రారంభించారు
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**6. పంటలు, అత్యధిక ఉత్పత్తి చేసిన జిల్లాలతో జతపర్చండి?**
ఎ. తృణధాన్యాలు 1. వరంగల్
బి. చిరుధాన్యాలు 2. కామారెడ్డి
సి. పప్పులు 3. నల్లగొండ
డి. నూనెగింజలు 4. భద్రాద్రి
1) ఎ-3, బి-1, సి-2, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-3, బి-1, సి-4, డి-2
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**7. తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య లక్ష్మి పథకం గురించి కింది వాటిలో సరైనది?**
ఎ. అప్పటి సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని 2015, జనవరి 1న ప్రారంభించారు
బి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు పిల్లలకు రోజూ పౌష్టికాహారాన్ని అందజేస్తుంది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**8. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. నీతి ఆయోగ్ ఎగుమతి పనితీరు సూచిక నివేదిక- 2020 ప్రకారం ఎగుమతి సంసిద్ధతలో తెలంగాణ 6వ స్థానంలో ఉంది (భూ పరివేష్టిత రాష్ట్రాల్లో రెండోది)
బి. కౌన్సిల్ ఆఫ్ ఎనర్జీ, ఎన్విరాన్‌మెంట్ అండ్ వాటర్ (CEEW) నిర్వహించిన ఇండియా రెసిడెన్షియల్ ఎనర్జీ సర్వే 2020 ప్రకారం గృహాలకు 100 శాతం విద్యుదీకరణ సాధించిన దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
1) ఎ 2) ఎ, బి
3) ఏదీకాదు 4) బి

**9. 2020 మార్చి నాటి మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ రాష్ట్ర సమాచారం ప్రకారం భూ భాగంలోని యూనిట్ వైశాల్యానికి సౌర విద్యుత్ సామర్థ్యం పరంగా తెలంగాణ దేశంలో ఎన్నో ర్యాంకును పొందింది?**
1) 2 2) 3 3) 7 4) 9

**10. తెలంగాణలో ట్యాంక్ పునరుద్ధరణ, పునరుజ్జీవన కార్యక్రమం ఏది?**
1) మిషన్ కాకతీయ 2) మిషన్ లైఫ్
3) మిషన్ భగీరథ 4) మిషన్ వసుంధర

**11. తెలంగాణ రాష్ట్ర గణాంక సారాంశం-2021 ప్రకారం తెలంగాణలో పాఠశాల విద్యకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
ఎ. రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాలో అత్యధిక పాఠశాలలు ఉన్నాయి
బి. రాష్ట్రంలో జయశంకర్ జిల్లాలో అత్యల్ప పాఠశాలలు ఉన్నాయి
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**12. ప్రణాళికా సంఘం మొట్టమొదటి చైర్‌పర్సన్ ఎవరు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) సీడీ దేశ్‌ముఖ్
3) టీటీ కృష్ణమాచారి
4) ప్రశాంత చంద్ర మహలనోబిస్

**13. 1956 పారిశ్రామిక విధాన తీర్మానం (Industrial Policy Resolution)కు సంబంధించి కింది వాటిలో సరైనది?**
1) ఈ తీర్మానాన్ని అప్పటి ఆర్థిక మంత్రి డాక్టర్ జాన్ మథాయ్ ఆమోదించారు
2) ఈ తీర్మానం పరిశ్రమలను ఐదు వర్గాలుగా వర్గీకరించింది
3) ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర జోక్యం ఉండకూడదనే లక్ష్యానికి అనుగుణంగా ఈ తీర్మానం ఆమోదించబడింది
4) ఈ తీర్మానం రెండో పంచవర్ష ప్రణాళికకు ఆధారంగా నిలిచింది

**14. ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)ను ఏ సంవత్సరంలో స్థాపించారు?**
1) 1993 2) 1994
3) 1995 4) 1996

**15. వస్తువులు, సేవల పన్ను (GST)కు సంబంధించి కింది వాటిలో సరైనది?**
1) ఇది దేశంలోని కార్పొరేషన్ పన్నును భర్తీ చేసింది
2) ఇది దేశంలో ఆదాయ పన్నును భర్తీ చేసింది
3) ఇది దేశంలో ఏకీకృత పరోక్ష పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టింది
4) 2015, జూలై నుంచి అమల్లోకి వచ్చింది

**16. ఏ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు మహారత్న హోదా ఇచ్చారు?**
1) షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
2) హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్
3) ఎన్ఎండీసీ లిమిటెడ్
4) హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్

**17. దేశంలోని ఆర్థిక రంగం ఏ సంస్థ ద్వారా నియంత్రించబడుతుంది?**
1) ఫైనాన్స్ కమిషన్
2) ఆర్థిక మంత్రిత్వ శాఖ
3) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
4) సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా

**18. కింది రాష్ట్రాలను 2021-22లో అత్యధికంగా వరి ఉత్పత్తి చేసిన రాష్ట్రం నుంచి అత్యల్ప వరి ఉత్పత్తి చేసిన క్రమంలో అమర్చండి?**
ఎ. పంజాబ్ బి. పశ్చిమ బెంగాల్
సి. ఉత్తరప్రదేశ్
1) బి, సి, ఎ 2) బి, ఎ, సి
3) సి, బి, ఎ 4) సి, ఎ, బి

**19. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది వాటిని జతపర్చండి?**
ఎ. అరుణాచల్‌ప్రదేశ్ 1. అత్యల్ప జన సాంద్రత
బి. హిమాచల్‌ప్రదేశ్ 2. అత్యల్ప పట్టణ జనాభా శాతం
సి. గోవా 3. అన్ని రాష్ట్రాల్లో కంటే అత్యధిక పట్టణ జనాభా శాతం
1) ఎ-1, బి-2, సి-3 2) ఎ-2, బి-1, సి-3
3) ఎ-1, బి-3, సి-2 4) ఎ-3, బి-2, సి-1

**20. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలను అత్యధిక అక్షరాస్యత రేటు నుంచి అత్యల్ప అక్షరాస్యత రేటు క్రమంలో అమర్చండి?**
ఎ. మిజోరం బి. రాజస్థాన్
సి. అసోం డి. బీహార్
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, బి, డి
3) బి, ఎ, సి, డి 4) బి, సి, ఎ, డి

**21. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది రాష్ట్రాలను అత్యధిక శాతం పట్టణ జనాభా నుంచి అత్యల్ప శాతం పట్టణ జనాభా గల క్రమంలో అమర్చండి?**
ఎ. రాజస్థాన్ బి. మణిపూర్
సి. పశ్చిమ బెంగాల్ డి. మహారాష్ట్ర
1) డి, ఎ, బి, సి 2) డి, ఎ, సి, బి
3) డి, సి, ఎ, బి 4) డి, సి, బి, ఎ

**22. కొవిడ్-19 వ్యాప్తిని ట్రాక్ చేయడంలో, నియంత్రించడంలో సహాయం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన యాప్?**
1) ఆరోగ్య సేతు 2) అయకర్ సేతు
3) BHIM UPI 4) mAadhar

**23. భారత ప్రభుత్వం స్వచ్ఛ భారత్ అభియాన్ (క్లీన్ ఇండియా మిషన్)ను ప్రారంభించిన సంవత్సరం**
1) 2015 2) 2012
3) 2016 4) 2014

**24. 2020లో వయోజనుల్లో అక్షరాస్యత, విద్యను ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం?**
1) రాష్ట్రీయ్ మాధ్యమిక శిక్షా అభియాన్
2) విద్యాహక్కు చట్టం
3) పఢ్‌నా లిఖ్‌నా అభియాన్
4) సర్వశిక్షా అభియాన్

**25. 2018లో పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు పోషకాహారాన్ని మెరుగుపరచడానికి దేశంలో ప్రారంభించిన పథకం పేరు?**
1) ఆప్‌కీ బేటీ హమారీ బేటీ
2) ప్రధాన మంత్రి మాతృవందన యోజన
3) కన్యాకోష్ 4) పోషణ్ అభియాన్

**26. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ 2023, ఏప్రిల్‌లో పారిశ్రామిక కాలుష్యానికి గాను రూ.100 కోట్ల జరిమానాను ఏ రాష్ట్రానికి విధించింది?**
1) రాజస్థాన్ 2) గుజరాత్
3) అసోం 4) గోవా

**27. దేశ జనసంఖ్య సంబంధమైన ప్రొఫైల్‌కు సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. 2022 నాటికి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన మూడో దేశం భారత్
బి. దేశంలోని జనాభా ప్రధానంగా గ్రామీణులు
సి. దేశంలో లింగ నిష్పత్తి కొన్ని సంవత్సరాలుగా మెరుగుపడుతుంది
1) బి 2) సి
3) బి, సి 4) ఎ, సి

**28. దేశంలో పేదరికానికి కింది అంశాల్లో దోహదం చేసేది?**
ఎ. మితిమీరిన విద్య, నైపుణ్యాలు
బి. భూమి, ఇతర వనరుల అసమాన పంపిణీ
సి. తక్కువ వేతనాలు, అల్పమైన పని పరిస్థితులు డి. లింగ అసమానత
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) సి, డి

**29. నిరుద్యోగిత రకాలు, వాటి వివరణలను జతపర్చండి?**
ఎ. ఘర్షణ నిరుద్యోగం 1. సాంకేతికతలో మార్పులు లేదా వస్తువులు, సేవల డిమాండ్ కారణంగా నిరుద్యోగం
బి. నిర్మాణాత్మక నిరుద్యోగం 2. నైపుణ్యాలు లేదా విద్య లేకపోవడం వల్ల నిరుద్యోగం
సి. చక్రీయ నిరుద్యోగం 3. పరిశ్రమల్లో కాలానుగుణ హెచ్చుతగ్గుల కారణంగా నిరుద్యోగం
డి. కాలానుగుణ నిరుద్యోగం 4. ఆర్థిక లాభాల క్షీణత లేదా మాంద్యం కారణంగా నిరుద్యోగం
1) ఎ-1, బి-2, సి-3, డి-4 2) ఎ-1, బి-2, సి-4, డి-3
3) ఎ-2, బి-1, సి-4, డి-3 4) ఎ-1, బి-4, సి-2, డి-3

**30. దేశంలో కింది వాటిలో ప్రత్యక్ష పన్ను?**
1) వస్తువులు, సేవల పన్ను (జీఎస్‌టీ)
2) ఎక్సైజ్ సుంకం
3) కస్టమ్స్ సుంకం 4) కార్పొరేట్ పన్ను

**31. కింది వాటిలో దేశంలోని గర్భిణులు, పాలిచ్చే మహిళలకు ఆర్థిక సాయం అందించడమే లక్ష్యంగా గల పథకం?**
1) ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన
2) ప్రధాన మంత్రి మాతృ వందన యోజన
3) స్వచ్ఛ భారత్ అభియాన్
4) డిజిటల్ ఇండియా కార్యక్రమం

**32. 1991 నుంచి సంస్కరణల కింద దేశంలో ప్రైవేటీకరణకు ఉదాహరణ ఏది?**
1) కొత్త ప్రభుత్వ రంగ సంస్థ ఏర్పాటు
2) ఇప్పటికే ఉన్న ప్రభుత్వ రంగ కంపెనీలో వాటాను ప్రైవేట్ కంపెనీలకు విక్రయించడం
3) ఒక ప్రైవేట్ కంపెనీ జాతీయాకరణ
4) ప్రైవేట్ కంపెనీకి రాయితీలు ఇవ్వడం

**33. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత దేశంలోని ఏ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించింది?**
1) ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక
2) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక
3) పదో పంవచర్ష ప్రణాళిక
4) పదకొండో పంచవర్ష ప్రణాళిక

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-2, | 3-3, | 4-2, |
| 5-1, | 6-1, | 7-3, | 8-2, |
| 9-1, | 10-1, | 11-3, | 12-1, |
| 13-4, | 14-3, | 15-3, | 16-2, |
| 17-3, | 18-1, | 19-1, | 20-2, |
| 21-4, | 22-1, | 23-4, | 24-3, |
| 25-4, | 26-1, | 27-3, | 28-2, |
| 29-2, | 30-4, | 31-2. | 32-2, |
| 33-1 | | | |

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

